కథ

-ఫవని

# ఎండుటాకు

వరండాలోకొచ్చి చెప్పులేసుకుని "రాధా...మురళీ! వెళ్ళొస్తాం" అని చెప్పి బయటకు వచ్చింది సుభద్ర.

అప్పటికే రాఘవరావు నాలుగైదు బుట్టలు, సంచులు కారులో పెట్టించి సుభద్రకోసం చూస్తున్నాడు. వాళ్ళు వెళ్ళిపోగానే హాల్లోకి వచ్చి కూర్చున్న మురళితో రాధ-

"మీ అన్నయ్యకి, వదినకి రోజు రోజుకి పిచ్చి ముదిరిపో తున్నట్లుంది. సంపాదించిందంతా అలా రోడ్డు మీద పారేయటానికెలా మనసొప్పుతుందో? ఒకళ్ళు తాన అంటే ఇంకొకళ్ళు తందాన! ఇద్దరికిద్దరూ సరిపోయారు. ఈ ఆశ్రమాలేమిటో ఈ గోలేమిటో?" అన్నది వ్యంగ్యంగా.

"ఇన్నాళ్ళనుంచి సుజాతేదో చెప్తోందని నువ్వంటుంటుంటే ఏమో అనుకున్నానుగానీ రాధా! వీళ్ళకు నిజంగానే పిచ్చిపట్టినట్లుంది. వృద్ధాశ్రమాలంటారు, అనాథాశ్రమాలంటారు, బీద పిల్లలకి చదువులంటారు. ఏమిటో వీళ్ళే దేశోద్ధారకుల్లాగా" అన్నాడు మురళి.

"అయినా వాళ్ళేం చేసుకుంటే మనకెందుకులెండి! వాళ్ళ సొమ్ము వాళ్ళిష్టం. కానీ వీళ్ళు మళ్ళీ ఎప్పుడొస్తారే ఏమిటో! పెళ్ళివారు నాలుగ్గంటలకల్లా వస్తామన్నారుకదా! మళ్ళీ హడావుడి, చికాకు అవుతుందేమో!" అన్నది ఆందోళనగా రాధ.

"వాళ్ళకోసం మనం ప్రత్యేకంగా చేసేదేముందిలే! ప్రొద్దుటినుంచీ వదిన ఆ విషయం అనుకుంటూనే వుందిగా..వంట, అదీ కూడా అయినట్లే వుంది. ఇంకా తొమ్మిదిన్నర కూడా కాలేదు. అన్నయ్య వాళ్ళు రాగానే భోజనాలయితే ఇంక మనకేం పనుంటుంది?"

"అదే నా బాధ! వాళ్ళెప్పుడొస్తారో! మీ వదిన ఇవాళ పంచటాలకోసం పులిహోర పొట్లాలు, లడ్డూలు తయారుచేసింది. అవే పెళ్ళివారిక్కూడా పెడుతుందేమోనండీ! వాళ్ళకు మనం మర్యాదలోపం చేయకూడదు! గ్రాండుగా వుండాలి. మంచి మంచి స్వీట్లు, పళ్ళు, పూలు వగైరా మీరెళ్ళి చూసి తీసుకురండి. చిన్నతనంగా వుండకూడదు" అన్నది రాధ.

ప్రక్కగదిలోంచి వాళ్ళ మాటలను వింటున్న స్వాతి హాల్లోకొచ్చి, "ఏమిటమ్మా! నువ్వు మరీను. పెద్దమ్మకు, పెద్దనాన్నకు ఏమీ తెలియదా? వాళ్ళే అన్ని విషయాలూ మాట్లాడి పెళ్ళిచూపులు ఏర్పాటు చేశారు కదా! నీ పెళ్ళినాటినుండి వాళ్ళను చూస్తున్నావు. వాళ్ళను గురించి నీకేమీ తెలియదామ్మా? వాళ్ళ తృప్తి వాళ్ళది. వాళ్ళ పెళ్ళిరోజు కదా అని వృద్ధాశ్రమంలో ఏవో పళ్ళు, స్వీట్లు పంచి పెట్టటానికి వెళ్ళినంత మాత్రాన అలా అనుకోవటమెందుకమ్మా! దానివల్ల మన కొచ్చిన కష్టమేమిటి?" అన్నది వాళ్ళను కన్విన్స్ చేస్తున్న ధోరణిలో.


"నువ్వొకదానివి. ఏదో మాట వరసకన్నాను లేవే..వాళ్ళ మీద ఈగ వాలనివ్వవు" అన్నది రాధ.

"పిల్లలు లేకపోయినా, పిల్లల్ని వాళ్ళెలా చూస్తారో ఆ ప్రేమను అనుభవించినదాన్ని గాబట్టి చెప్తున్నాను. పెద్దమ్మ, పెద్దనాన్న వచ్చేటప్పుడు ఏమేం తేవాలో చెప్పుకుంటుంటే నేను విన్నాను. నీ మనసుకు నచ్చినట్లుగానే వాళ్ళకు మర్యాద చేస్తారు గానీ అమ్మా! నువ్వేం టెన్షన్ పడకు" అన్నది స్వాతి.

ఒక్కక్షణం మనసు చివుక్కుమనిపించింది రాధకు సుభద్రను గురించి అలా ఆలోచించినందుకు.

★ ★ ★

రాధ అంచుతో వున్న కంచిపట్టు చీర కట్టుకొమ్మని




బలవంతం చేయటం స్వాతికి నచ్చలేదు.

"అమ్మవారిలా అలంకరించుకుని కూర్చోవటం నా వల్ల కాదు. నన్నిలా ప్రతిసారీ ప్రాణం తీయ కమ్మా! నేను కట్టుకున్న చీరను చూసే చేసుకుం టాడా? నన్ను కాస్త ఫ్రీగా వుండనీ" అని బ్రతిమాల సాగింది స్వాతి.

"పెళ్ళిచూపుల్లోనూ, పెళ్ళిళ్ళలోనూ కాక ఇంకె ప్పుడు కట్టుకుంటారే పట్టుచీరలు? అంతమరీ సాదా సీదాగా వుంటే బాగుండదు స్వాతీ! ఆ చీరలో మరీ తేలిపోతావ్!"

## హాట్ ఫేవరెట్

**దక్షిణాది సినీజగత్తులో ఓ తారగా వెలుగొం దుతోంది నయనతార. చంద్రముఖి చిత్రం ఆమెకి మంచి అవకాశాలకు నాందిగా భావిస్తు న్నారంతా. ఆ చిత్రంలో ఆమె రజనీకాంత్‌తో కలిసి నటించడం మంచి హిట్‌ని సాధించడంతో ఇక తిరుగులేని కెరీర్‌ని సొంతం చేసుకున్నానం టోంది ఈ భామ. మళయాళం, ఇటు తమిళం, తెలుగు డబ్బింగ్ చిత్రాల్లో బిజీగా ఉన్న నయన తార మరిన్ని చిత్రాలు తన ఖాతాలో జమకాగల వని ఆశాభావంతో చెబుతోంది. బెస్టాఫ్‌లక్!**



"ఏమర్రా! ఎందాకావచ్చింది మీ చీరల సెలక్షన్?" అంటూ ఆ గదిలో కొచ్చింది సుభద్ర.

"చూడక్కా! పట్టుచీర కట్టుకో మంటే వినటం లేదు. ఇది కట్టు కుంటానంటోంది" అంటూ ఆ చీరను చూపించి కంప్లయింట్ చేసింది రాధ.

"నేను మాత్రం ఇదే కట్టుకుం టాను. అది వద్దు గంగిరెద్దు లాగా?"

"రాధా! కట్టుకోనీ పోనీ ఆ చీరని! దానికి సూట్ కాలేదనిపిస్తే, మార్చి మళ్ళీ పట్టుచీరే కడదా ములే! త్వరగా తెమలండి! వాళ్ళొ చ్చేవేళవుతోంది" అంటూ బయట కెళ్ళింది సుభద్ర.

స్వాతి ఆ చీర కట్టుకొని "చూడు..హాయిగా ఎంత బాగుందో!" అన్నది రాధకెదురుగా వచ్చి.

"నీకెందుకు బాగుండదూ? బాగుండాల్సింది వాళ్ళకి! నీకు వత్తాసు ఆవిడొకతి. అవునులే, తన పిల్లయితేగా! ఏమయినా చెప్తుంది. ఎలావుంటే తనకేంటి" అన్నది రాధ.

అప్పుడే మళ్ళీ ఏదో చెప్పాలని వచ్చి రాధ వెను కనే వున్న సుభద్ర, తనను చూసి స్వాతి ముఖం పాలిపోవటం గమనించి సర్దుకుంటూ, "ఏం రాధా! అయిందా?" అంటూ స్వాతివైపు చూసి,

"స్వాతి బాగుంది రాధా! తలలో కొంచెం పూల మాల పెట్టు. నీ మెడలో వున్న ఆ సన్న నెక్లెస్ పెట్టు. బంగారుబొమ్మలాగా వుంటుంది" అన్నది వాళ్ళ మాటలేవీ విననట్లుగా.

ఆ తరువాత కాసేపట్లో పెళ్ళివారు రావటం, చూడటం, మరురోజే వాళ్ళకు నచ్చినట్లు కబు రుచేయటం జరిగింది. వెంటనే తాంబూలాలు పుచ్చుకుని నెలరోజుల్లో పెళ్ళి ముహూర్తం కూడా నిర్ణయించారు.

★ ★ ★

రాఘవరావు బ్యాంకు మేనేజర్‌గా చేసి రిటైర య్యాడు. అతనికి ఇద్దరు తమ్ముళ్ళు, ఒక చెల్లెలు. సుభద్ర ఆమె తల్లిదండ్రులకొక్కతే కూతురు. రాఘ వరావు వాళ్ళకు పిల్లలు లేరు. తల్లిదండ్రులను తమ దగ్గరే వుంచుకుని తమ్ముళ్ళకు, చెల్లెలికి చదువు సంధ్యలు, పెళ్ళిళ్ళు లాంటి బాధ్యతలన్నీ వారిద్దరూ నిర్వహించారు. ఇద్దరివైపూ పెద్దవాళ్ళం దరూ గతించాక పుణ్యక్షేత్రాలనీ, బంధువుల ఇళ్ళ కనీ అలా తిరుగుతూ కాలక్షేపం చేయసాగారు సుభద్ర, రాఘవరావు.

సుభద్ర చాలా చొరవ, ధైర్యం, కలుపుగోరు స్వభావం గల మనిషి. మంచి మాటకారి. బాగా పాడుతుంది. కుట్లు, అల్లికలు సరేసరి..అన్నీ సర దాలే! నాలుగైదేళ్ళు లేడీస్ క్లబ్‌లో చాలా యాక్టివ్‌గా వుంది. ఇటు మోడరన్ అవుట్‌లుక్ కలిగి వుండటం, అటు ప్రాచీన సాంప్రదాయాల పట్ల మంచి అవగాహన కలిగి వుండటంతో చిన్నా, పెద్దా అంతా ఆమెతో స్నేహాన్ని కోరుకునే వాళ్ళు.

అలా వాళ్ళతో స్నేహం ఏర్పడిన పెళ్ళివారు రాఘవరావు తమకు బాగా తెలి సినవాడు, మంచి వ్యవహార దక్షత కలవాడు కావటంతో ప్రతి విషయం ఆయనకు చెప్పటం, ఆయననే సంప్రదిం చటం చేయసాగారు. పెళ్ళి ఏర్పాట్లను గురించి రాఘవ రావు, సుభద్ర చెప్పే సూచ నలు, సలహాలు నచ్చటంతో మురళి, రాధ కూడా పెళ్ళి బాధ్యతంతా వాళ్ళకే వదిలే శారు. వాళ్ళిద్దరూ పెళ్ళికి పది రోజుల ముందే వచ్చి, అన్నీ చూసి పెళ్ళి ఘనంగా జరిపిం చారు.

సుభద్రకి తల్లివైపు నుంచి వచ్చిన ఇల్లు అమ్మితే ఆరేడు లక్షల దాకా వచ్చింది. అలాగే రాఘవరావు కూడా మంచి జీతంతో రిటైరవటంతో నిలువ చేసిన డబ్బును వాళ్ళకు తోచిన రీతిలో ఖర్చుపెట్టుకుంటూ వుంటారు. అది రాఘవరావు చిన్నతమ్ముడు శేఖర్ భార్యకు నచ్చదు. శేఖర్ టీచర్‌గా పనిచే స్తున్నాడు. తన భర్తకు జీతం తక్కువ, పిల్లలు గలవాడు కనుక- వాళ్ళలా డబ్బును వృధా చేయకుండా, తమకెం దుకివ్వరని ఆమెకు కోపం! అప్పుడప్పుడు ఆమె వాళ్ళతో,

వీళ్ళతో కూడా ఆ మాట అంటూ వుంటుంది. శేఖర్ ఆమెనేమీ అనలేక మనసులో బాధపడుతూ వుంటాడు.

స్వాతి పెళ్ళికి వచ్చిన సుజాత రాధతో "అక్కా! సుభద్రక్కకి అయిన వాళ్ళనొదిలేసి బయటివాళ్ళ మీద మమకారమేమిటి?" అన్నది.

"ఎవర్ని తక్కువగా చూస్తోందిలే సుజాతా? మొదట్నుంచీ మేము కలకత్తాలోనే వుండటంతో ఎప్పుడైనా రెండు రోజులుండి వెళ్ళటం తప్ప కలిసి వున్నది లేదుగా! మేము ఆంధ్రా వచ్చిన ఈ రెండేళ్ళ నుండే కాస్త చనువేర్పడింది. ఎప్పుడైనా నువ్వు చెప్తే తప్ప వాళ్ళ విషయాలు నాకంతగా తెలియవు. మేము వచ్చేసే ముందు స్వాతి బ్యాంకు కోచింగ్‌కి వాళ్ళ దగ్గర వున్న దగ్గర నుండి కాస్త రాకపోకలు పెరిగాయి. కానీ సుజాతా! అక్కను మనం అపార్థం చేసుకుంటున్నాం. నేను ఈ నెలరోజుల నుండి గమనిస్తున్నాను కదా! మనసు చాలా మంచిది. ఆవిడ దగ్గరనుండి మనం చాలా నేర్చుకోవాలి. బావగారు కూడా అంతే!" అన్నది రాధ.

"అవునులే! నీకు ప్రస్తుతం అన్నీ నెత్తినేసుకుని నిర్వాకం చేస్తోందిగా! అందుకని నీకు బాగుంది. రేపు అంతా మూటకట్టుకుని తమతో తీసుకుపోతారా? వున్న తమ్ముళ్ళకి చెరికాస్త ఇస్తే మన అవసరాలకి పనికొస్తాయి కదా! దానాలనీ, ధర్మాలనీ అంతా తగలేసి, రేపు కాలూ, చెయ్యీ పడిపోయాక మళ్ళీ మన దగ్గరకే తయారవుతారేమో! వీళ్ళకింకెవరున్నారనీ? గుడ్డకీ, నగకీ మొహం వాచినట్లు మనం వెళ్ళినా, వాళ్ళొచ్చినా అవి కొని పడేస్తారు" అన్నది సుజాత అక్కసుగా.

"ఏమోలే సుజాతా! మన మెందుకలా అనుకోవాలి? పెద్దవాళ్ళు! చల్లగా వుండనీ! డబ్బు సాయం కన్నా మాట సాయం, మనిషి సాయం జీవితంలో చాలా అవసరం సుజాతా! కొన్ని సందర్భాల్లో నేర్పు కావాలి. అది అందరికీ వుండదు. అప్పటికప్పుడు నేర్చుకుంటే రాదు. వాళ్ళు జీవితాన్ని బాగా ఎరిగిన వాళ్ళు! వాళ్ళ సాహచర్యంలో మనం కూడా నేర్చుకోవాలి. నేను కూడా ఇదివరకు వాళ్ళను అపార్థం చేసుకున్నాను. అయినా..అడపా తడపా మన అవసరాలను వాళ్ళు కాక ఎవరొచ్చి తీరుస్తున్నారు చెప్పు?" అన్నది రాధ.

"నువ్వెన్నన్నా చెప్పక్కా! వాళ్ళ ధోరణి నాకేం నచ్చలేదు. వీళ్ళకు ధర్మసత్రాలూ, ఆశ్రమాలూ తప్ప మనం కనిపించమా? కారులో వూళ్ళు పట్టుకుని వూరేగకపోతే ఈయనకేదన్నా పెద్ద మొత్తంలో సాయం చేయొచ్చుగా! ఈ వాగుడు జాబ్ మానేసి హాయిగా ఏదన్నా బిజినెస్ చేసుకుంటారు. మీ కంటే బావగారిది మంచి ఉద్యోగం కాబట్టి మీకే అవసరాలూ వుండవు. మాకట్లా లేదుగా" అన్నది సుజాత.

రాధ ఇంక ఆమెతో ఏం మాట్లాడలేక వూరుకుంది.

★ ★ ★

"హలో మోహన్! నేనయ్యా రఘు అంకుల్‌ని. ఒక్కసారి మీ ఆంటీని చూసివెళ్తావా? నాలుగురోజుల నుండి తలనొప్పిగా వుందంటోంది. తూలిపడబోతేంది. ఈరోజు వాంతులు కూడా అయ్యాయి. నీ దగ్గరికి వెళ్దామంటే ఏదో పైత్యం చేసుంటుంది. నాకేం లేదంటుంది" అన్నాడు రాఘవరావు.

"మీరేం ఖంగారుపడకండంకుల్! నేను చూసుకుంటాగా! నేను హాస్పిటల్‌కి బయలుదేరుతున్నాను. వచ్చి వెళ్తాను" అన్నాడు మోహన్.

డాక్టర్ మోహన్- రాఘవరావు క్లోజ్ ఫ్రెండ్ కరుణాకర్ కొడుకు. చెప్పినట్లుగానే అరగంటలో వచ్చాడు మోహన్.

సుభద్ర మోహన్ని చూసి, "రా రా! మోహన్. ఏమిటి విశేషం? ఈరోజు హాస్పిటల్‌ని నీ అసిస్టెంటుకి అప్పజెప్పావా?" అన్నది.

"లేదాంటీ! వెళ్తూనే వచ్చాను. మిమ్మల్నొకసారి చూసివెళ్దామని..మీరేమిటి కొంచెం అలసటగా కనిపిస్తున్నారు? అనువులేండీ! ఒక్క నిముషం కూడా రెండు కాళ్ళు ఒకచోట పెట్టి వుండరు. అవునా ఆంటీ?" అన్నాడు నవ్వుతూ ఆమె ప్రక్కన కూర్చుని.


"లేదు లేవయ్యా, అంత ఒకచోట నిలువకుండా చేసే పనులేమున్నాయి?" అన్నది సుభద్ర.

"మీరు పిల్లల్లో పిల్ల, పెద్దల్లో పెద్ద కదా! పైగా వెళ్ళింది పెళ్ళికి! మీరు కూర్చుంటారంటే నేను నమ్ముతానా? ఒకసారి బి.పి. చెక్ చేస్తానుండండి" అన్నాడు మోహన్.

"ఆహా! ఇది ఈయనగారి నిర్వాకమన్నమాట! నిన్ను రమ్మని ఫోన్ చేశారా? పెళ్ళిళ్ళల్లోనే కదా నలుగురం కలిసేది. పగలంతా ఏదో హడావుడిగా గడిచిపోయేది. రాత్రిపూటయితే అందరం సరదాగా కబుర్లు చెప్పుకోవచ్చు కదాని కాస్త ఎక్కువసేపు మేలుకోవటంతో పైత్యం చేసి కాస్త కళ్ళు తిరుగుతున్నట్లుగా

## అందాల ఆరబోత

**సెక్సీ సైరన్ సమీరారెడ్డికి తెలుగులో దూసుకుపోయే అవకాశం బాగానే వచ్చినట్టుంది. ఒకపక్క మెగాస్టార్‌తో కలిసి నటిస్తున్న ఈ భామకి ఇప్పుడు 'నరసింహుడు'తో చెట్టాపట్టాలేసుకుని తిరిగే అవకాశం కలిగింది. జూనియర్ ఎన్టీఆర్ ఇమేజికి తగ్గట్టుగా రూపుదిద్దుకుంటున్న ఈ నరసింహుడు చిత్రంలో సమీరారెడ్డి అందాల ఆరబోత ప్రత్యేక ఆకర్షణ కానుంది. చెంగల వెంకట్రావ్ నిర్మాత అయిన ఈ చిత్రానికి పరుచూరి బ్రదర్స్ మంచి డైలాగ్స్‌ని అందించారు. ఈ సినిమా హిట్ అయితే సమీరా అందాలు చూసే అవకాశం మళ్ళీ మళ్ళీ కలగవచ్చేమో!**



వుంది. దీనికీ ఈయన రాద్ధాంతం చేస్తున్నారు" అన్నది సుభద్ర మోహన్ బి.పి.చూస్తుంటే.

"అది నిజమేగానీ ఆంటీ! తిరగ్గలుగుతున్నాను కదా అని పరుగులు పెట్టకూడదు కదా! మీ వయసు కూడా అరవై దాటాయని గుర్తుపెట్టుకోకపోతే ఎలా? స్ట్రెయిన్ బాగా తగ్గించుకోవాలి. మీకు కొంచెం బి.పి. వుంది. అందుకే అలా వుంది. కొంచెం రెస్ట్‌గా వుంటే అదే తగ్గిపోతుంది. ఈ టాబ్లెట్స్ వాడండి" అన్నాడు మోహన్.

"ఇంతవరకు జిరున చీది ఎరుగను నాకు బి.పి.ఏమిటయ్యా బాబూ!" అన్నది నవ్వుతూ సుభద్ర.

"అవునుమరి! మీలాంటి ఆరోగ్యం ఎంతమందికుంటోంది ఈరోజుల్లో? అందుకే కాస్త జాగ్రత్తగా వుంటే మీరు ఇంకా బాగుంటారు" అన్నాడు మోహన్ వెళ్ళటానికి లేస్తూ.

అతను వెళ్ళాక "మోహన్ చెప్పింది విన్నావు కదా! ఇకనైనా చిన్నపిల్లలాగా వురుకులు, పరుగులు మానేసి రెస్టు తీసుకో! మనం అడ్డం పడితే ఎవరు చేస్తారు చెప్పు. అందరికీ చెప్తావు. నీ గురించి మాత్రం ఏం ఆలోచించుకోవు" అన్నాడు బాధగా రాఘవరావు.

"ఏమండీ, రోగాలు మనుషులకు రాక మానులకొస్తాయా? బి.పి. కూడా ఒక రోగమేనా? దానిక్కూడా అంత దిగులు పడతారేమిటండీ? అయినా ఒకళ్ళు మనకు చేసేదేమిటి? ఒకళ్ళకొకళ్ళం మనం లేమా?" అన్నది సుభద్ర తేలికగా తీసేస్తూ.

"నువ్వు ఏమీ తెలియని దానివి కాదు సుభద్రా! నువ్వు కుట్లు, అల్లికలు, సంగీతం అని పిల్లలతో వాగి వాగి అలసిపోతున్నావు. నీకు అందులో ఎంత ఆనందముందో నాకు తెలుసు. నీతో పాటు ఆ పిల్లల మధ్యన నేనూ ఎంజాయ్ చేస్తున్నాను. కాదనను! కానీ ఇంక తగ్గించుకోవాలి. నీ ఆరోగ్యం దెబ్బతింటే మాత్రం నేను చూడలేను" అన్నాడు రాఘవరావు.

"అలాగే లెండి! మీరలా దిగులుగా వుండకండి! ఏదో నాకు పెద్ద ప్రమాదం ముంచుకొచ్చినట్లు మాట్లాడుతున్నారు. మీరు చెప్పినట్లుగానే చేస్తాను. సరేనా?" అంటూ మంచం మీద పడుకుంది అలసటగా సుభద్ర.

స్వాతి పెళ్ళిలో రాఘవరావు పెద్దనాన్న కొడుకు వెంకట్రావు రాఘవరావుతో ఆ మాట ఈమాటా మాట్లాడుతూ "రఘూ! నీకు పిల్లలు లేకపోతేపోయింది. నా పిల్లలు పనికిరాకపోయినా, నీ తమ్ముడి పిల్లల్లో ఒకణ్ణయినా దత్తత తీసుకోరా అంటే విన్నావు కాదు. పోనీ, ఇంకెవర్నయినా పెంచుకోకపోతివి. ఎల్లకాలం ఓపికలిలాగే వుంటాయన్రా? రేపు నిన్ను చూడాల్సింది నీ తమ్ముళ్ళేగా! సంపాదనంతా అన్నదానాలనీ, వస్త్రదానాలనీ పాడు చేస్తున్నావటగా! అంతా పోగొట్టుకుని వస్తే మిమ్మల్ని వాళ్ళు మాత్రం ఏం చూస్తారు?" అన్నాడు ఏమాత్రం మొహమాటం లేకుండా.

తనకు సంతానం లేకపోవటం తప్పు. తన సొమ్మును తాను ఖర్చుపెట్టుకోవటం తప్పు! తనకు నీతులు చెప్పే ఈ పెద్దమనిషి వూళ్ళో ఆస్తిని హారతి కర్పూరం చేసి పెళ్ళాం బిడ్డల్ని పట్టించుకోకపోతే, వదినగారి బాధను చూడలేక పిల్లల్నిద్దర్నీ తన దగ్గరుంచుకుని డిగ్రీ దాకా చదివించాడు. తన ఫ్రెండ్స్ సహాయంతో ఏవో ప్రయివేటు కంపెనీల్లో వుద్యోగాల్లో పెట్టాడు. ఇంకా ఏదో చేయలేదని తన మీద కోపం!

బహుశా ఇటువంటి మాటలే సుభద్ర చెవిన కూడా పడి వుంటాయి. నిండుకుండ సుభద్ర తొణకదు, బెణకదు. దేన్నీ సాధారణంగా లెక్క చేయదు. నవ్వుతూ సమాధానం చెప్తూ సమస్యను పరిష్కరించుకుంటుంది. కానీ, ఇలాంటి వుచిత సలహాలు, వంకరి మాటలు ఎవరినైనా కలతపెడతాయి. తనకే బాధనిపించింది సుభద్ర మాత్రం బాధపడదూ!

డబ్బున్నదే అది పాపిష్టిది. అది వుండీ బాధపెడుతుంది. లేకా బాధపెడుతుంది. బంధాన్ని ఏర్పరచగలదు. తుంచనూ గలదు. కానీ..ఎప్పుడు ఏం చేస్తుందో తెలియదు కదా!



మధ్యలో కళ్ళు తెరిచి చూసిన సుభద్ర భర్త ఏదో ఆలోచిస్తుండటం చూసి,

"ఏమిటీ, నాకు చెప్పి మీరు ఆలోచనలో పడ్డారు?" అడిగింది.

"ఏముందిలే సుభద్రా! మనిద్దరం ఆలోచించేదీ ఒకటే! మన మనసుల్లో ఏముందో ఎవరికీ తెలియదు కదా" అన్నాడు రాఘవరావు.

"నిజమేనండీ! నేను వద్దనుకుంటూనే అక్కరలేని విషయాలకు మనసులో చోటిచ్చాను. నలుగురం కలిసినప్పుడు ఆత్మీయంగా వుండి, మళ్ళీ ఎప్పుడు కలుస్తామా అని అనిపించాలిగానీ, ఎదుటివాళ్ళను బాధించి సంతోషించాలనుకోవటమేమిటో అనిపించింది అంతే! మనం మనమనుకున్నట్టు జీవిద్దాం. ఎవరికోసం మన ఆలోచనా విధానాన్నిగానీ, మన జీవన సరళినిగానీ మార్చుకోవద్దు. మనిద్దరికీ ఒకటేమాట, ఒకటే బాట" అన్నది దృఢంగా సుభద్ర.

"అదీ, ఇప్పుడు సుభద్రవనిపించావ్" అన్నాడు నవ్వుతూ రాఘవరావు.

## ఈనాటి ఈ బంధం...

**రాజకీయాల్లోలాగే ఇక్కడ కూడా శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరేమో! ఎప్పుడూ అఫైర్ల గురించి తిరిగే తారలు ఒకేచోట కలిసి మెలిసి ఉండడం, అందునా ఆ బంధాన్ని శాశ్వతం చేసుకోవాలనుకోవడం వింతగా ఉంటుంది. ఇప్పుడు సెలీనాజైట్లీ, లారాదత్తా, ఈషాడియోల్‌ల త్రయం ఎక్కడోచోట కలుసుకుంటూనే ఉంటున్నారు. సినిమాల గురించి, కుటుంబ విషయాల గురించి వారు చర్చించుకుంటూ హేపీగా ఉంటున్నారు. 'నో ఎంట్రీ' షూటింగ్‌లో కూడా వీరు ఇలాగే కలుసుకున్నారట. ఈనాటి వీరి బంధమేనాటిదో!**

* * *

ఆ రాజు మోహన్ స్వంత హాస్పిటల్ భవనం శంకుస్థాపన. ముఖ్యమైన ఫ్రెండ్స్‌ని, కొద్దిమంది డాక్టర్స్‌ని ఇన్వైట్ చేశాడు. సుభద్ర, రాఘవరావు ఆ ఫంక్షన్‌కి వెళ్ళారు. ఫంక్షన్ అయిపోయాక తిరిగొస్తూ మోహన్‌కి ఒక కవరిచ్చాడు రాఘవరావు.

"అదేంటంకుల్! మీ ఆశీస్సులు చాలు నాకు. ఇంకా ఈ గిఫ్ట్ ఏమిటి?" అన్నాడు మోహన్.

"ఆశీస్సులు ఎప్పుడూ వుంటాయి. చిన్న పిల్లలను ఇలా కూడా ఆశీర్వదించవచ్చు" అన్నాడు

రాఘవరావు.

ఆ రాత్రి తొమ్మిది గంటల వేళ మోహన్ రాఘవ రావుకు ఫోన్ చేసి,

"అంకుల్, ఏమిటిది? ఆ కవర్ ఏమిటి? ఆ చెక్ ఏమిటి?" అన్నాడు వుద్వేగంతో.

"చూడు మోహన్! మానవసేవే మాధవసేవ అన్నారు. ఒక డాక్టరుగా ఎంతోమంది ప్రాణాలను కాపాడే నీ సేవలో నీవు నిర్మించే దేవాలయానికి ఒక యిటుకను నేను పెట్టాను! కష్టపడకుండా పుణ్యం సంపాదించాలని చూస్తున్నాను. చూశావా?" అన్నాడు రాఘవరావునవ్వుతూ.

"థాంక్స్ అంకుల్! నాకు చాలా సంతోషంగా వుంది. ఆ ఆనందాన్ని ఎలా తెలియజేయాలో తెలియటంలేదు" అన్నాడు ఆనందోద్వేగంతో.

"థాంక్స్ ఏమిటి మనలో మనకి! ఆ విషయం మర్చిపో!" అన్నాడు ఆప్యాయంగా.

"అలాగే అంకుల్! కానీ..మీ మంచి మనసుకి మరోసారి థాంక్స్ చెప్పకుండా వుండలేనంకుల్! వుంటానండీ!"

హాస్పిటల్ కట్టటానికి సుభద్ర, రాఘవరావు రెండు లక్షలు ఇవ్వాలని నిర్ణయించుకుని ఆ రోజు మోహన్‌కి చెక్కిచ్చారు.

★ ★ ★

రోజూలాగే ఇంటిముందున్న గార్డెన్‌లో ట్యూబ్‌తో నీళ్ళు పెడుతూ అటు ప్రక్క, ఇటుప్రక్క వున్న ఇళ్ళ వాళ్ళతో, రోడ్డు మీదుగా వెళ్ళేవాళ్ళతో కబుర్లు చెప్తున్నారు సుభద్ర, రాఘవరావు. పిల్లలు సన్నజాజిపూలకోసం వస్తే వాళ్ళకు పూలు కోసిచ్చి అక్కడున్న అరుగుమీద కూర్చున్నారు. అలా మాట్లాడుతూనే వున్నట్లుండి అక్కడే వున్న సుభద్రతో "సుభద్రా, ఈ ప్రక్కంతా నొప్పిగా వుంది. లోపలి కెళ్దామా" అన్నాడు రాఘవరావు.

ప్రక్కకి తిరిగి చూసిన సుభద్రకి ఛాతీపై చేయుంచుకుని బాధను ఓర్చుకో ప్రయత్నిస్తున్న భర్తను చూడగానే అనుమానం, భయం కలిగాయి.

అధైర్యపడకుండా వెంటనే పిల్లల సాయంతో ఆయన్ని లోపలికి తీసుకువచ్చి పడుకోబెట్టింది. వెంటనే మోహన్‌కి ఫోన్ చేసి హాస్పిటల్‌కి తీసుకువస్తున్నట్లు చెప్పింది.

వేయి దేవుళ్ళకు మ్రొక్కుకుంటూ తన ఆదుర్దా భర్తకు కనిపించనీయకుండా హాస్పిటల్‌కు తీసుకెళ్ళింది.

రాఘవరావును చూడగానే కండిషన్ గమనించిన మోహన్ ఇంటెన్సివ్ కేర్‌లో వుంచి ట్రీట్‌మెంటు ఇవ్వసాగాడు. సుభద్ర ప్రక్కనుండి ధైర్యం చెప్పేందుకు తన ఇంటికి ఫోన్ చేసి తల్లిదండ్రులను రప్పించాడు.

ఏమీ ఫరవాలేదని డాక్టర్లు చెప్తున్నా కరుణాకర్, సావిత్రిల ముఖాలలోని ఆందోళనను గమనించగలిగింది సుభద్ర. ఆమెకు నవనాడులూ కృంగినట్లయింది.

అంత బాధలోనూ అతని తోబుట్టువులకు విషయం తెలపటం బాధ్యతగా భావించి మురళికి ఫోన్ చేసింది.

మురళి చెప్పిన విషయం విని శేఖర్ చాలా బాధపడి వెంటనే ప్రయాణం కమ్మని సుజాతకు చెప్తే, "ఏమిటి? ఆవిడేమన్నా రమ్మని మీకు ఫోన్ చేసి చెప్పిందా? ఎవరో చెప్తే మనం పరుగెత్తాలా? ఎవరికి చెప్పిందో వాళ్ళే వెళ్తారులెండి! రోగాలొస్తే చాకిరీ చేయటానికి మనకు చెప్పమనుంటారు" అని ఆమె ఈసడించింది.

ఆమె స్వంత అన్నను పట్టుకుని అంతంత మాటలంటుంటే తట్టుకోలేకపోయాడు శేఖర్.

"నీకు యిష్టం వుంటే రా! లేకపోతే లేదు. అనవసరంగా నోరు పారేసుకోకు. నీకు జీవితంలో డబ్బు తప్ప ఇంకేమీ అక్కరలేదు. మానవత్వం కూడా మర్చిపోతున్నావు. మీ నాన్న దగ్గర యాభైవేలు తీసుకుని బ్యూటీ పార్లర్ అని అలా తగలేసావు. ఆయన ముందు తలెత్తుకోకుండా చేశావు. ఇప్పుడు మా అన్నయ్య మీద పడి ఏడుస్తున్నావు ఛీ!" అన్నాడు.

ఏమనుకుందో తనూ బయలుదేరింది సుజాత.

ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ వుండే సుభద్రను చూస్తుంటే జీవచ్ఛవంలా అనిపించింది స్వాతికి. మూడురోజులు మృత్యువుతో పోరాడి, సుభద్రను ఒంటరిదానిని చేసి వెళ్ళిపోయాడు రాఘవరావు.

ఆ తరువాత పదిరోజులు రాఘవరావు తమ్ముళ్ళు చేయవలసిన కార్యక్రమాలను జరిపించారు. బంధువర్గమంతా వచ్చారు. ఎవరు చెప్పేవి వాళ్ళు చెప్పారు. అలాగే వారిలోవారు ఎవరు చెప్పుకునేవి వాళ్ళు చెప్పుకున్నారు.

కొంతమందికి ఏదో ఆసక్తి. ఏదో తెలుసుకోవాలని తపన. కొన్ని మాటలు సుభద్ర చెవిన కూడా పడుతున్నాయి.

ఒక్కొక్కప్పుడు శోకమూర్తిలా, ఒక్కొక్కప్పుడు నిరామయంగా, నిరాసక్తంగా వున్న సుభద్రను చూసి రాధ మనసు ద్రవించిపోయింది. ఆమె ఒక నెలరోజులు సుభద్రకు తోడుగా వుంది. ఆమెకు కలిగిన కష్టం తీర్చలేనిదయినా మామూలుగా వుంచేందుకు రాధ ప్రయత్నించింది.

రాధ ఓదార్పు మాటలతో జీవిత సత్యాలను చిన్నప్పట్నుంచీ జీర్ణించుకున్న సుభద్ర మనసు రాయి చేసుకోవటానికి ప్రయత్నించసాగింది. ఒక రోజు రాధ, "అక్కా! మా దగ్గరకు వచ్చేయి. ప్లేస్ మారితే కొంచెం స్థిమితం చిక్కుతుంది" అన్నది.

"వద్దు రాధా! ఏం ఫరవాలేదు. కాలమే అన్నిటినీ మాన్పుతుంది. నీవన్నట్లు మనసును రాజీ పరచుకోవాలి. ఇప్పుడు మాత్రం నన్ను రమ్మనకు. ఇంకోసారెప్పుడైనా వస్తాను. నువ్వంటే నాకు కొండంత అండగా వుంది. కానీ నీ బాధ్యతను నీవు విస్మరించకూడదు. అక్కడ మురళి, పిల్లలు ఇబ్బంది పడుతున్నారు" అని బలవంతం చేసి పంపింది.

సుభద్ర ఎక్కడకూ వెళ్ళకపోయినా పరిచయస్తులు, బంధువులు, స్నేహితులు వచ్చి పలకరిస్తూనే వున్నారు. వీలైనంతవరకు మామూలుగా వుండటానికి ప్రయత్నిస్తున్నా ఆమె మనసులోని ఆలోచనలు ఆమెను నిలువనీయటం లేదు. మనసులో భర్త వుండగా తాము చేసుకున్న నిర్ణయాల అమలుకు రూపకల్పన చేయసాగింది.

ముందుగా కారు అమ్మి వేసింది. వారిద్దరూ ఎంతో ముచ్చటపడి కొనుక్కున్న కారది! ఆ తరువాత శవాన్ని తెచ్చిన కారని బంధువులు చేస్తున్న వ్యాఖ్యానాలన్నీ విన్నది సుభద్ర. అలా అన్న తరువాత ఆ కారును ఎవరికివ్వగలదు? ఆ తరువాత ఇంటిని అమ్మకానికి పెట్టింది. ఇది విని మురళి వాళ్ళు తమ వద్దకు వస్తుందని సంతోషపడ్డారు. రాఘవరావుపోయి సంవత్సరం పూర్తయిన కొద్దిరోజులకు సుభద్ర దగ్గరనుండి రాఘవరావు తమ్ముళ్ళిద్దరికీ, చెల్లెలికి రిజిస్టర్ పోస్టులో కవర్లు వచ్చాయి.

వాటిని విప్పి చూసుకున్న వాళ్ళకు మతులు పోయాయి.

వారి పిల్లలకు, అందరికీ పేరు పేరునా డబ్బు ఎప్పటినుండో దాస్తున్న పాస్‌బుక్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ రిసీట్లు అందులో వున్నాయి.

దానితోపాటు ఒక లెటరు-

"మీరందరూ నన్ను మీ దగ్గరకు రమ్మనటం నాకు సంతోషమేగానీ, శేషజీవితం నాలాంటి వృద్ధుల మధ్యలో గడపటమే మంచిదని నిర్ణయించుకున్నాను.

ఇది మీ అన్నయ్య వున్నప్పుడే ఎవరు ముందుపోయినా రెండవవాళ్ళు ఇలాగే చేయాలనుకున్నాము.

ఎండుటాకును సంరక్షించటం చాలా కష్టం! అలాంటి ఆకులన్నీ ఒకచోట వుండటమే మంచిది. మీరు నా గురించి బాధ పడవద్దు.

ఈ ఆశ్రమంలో నాకు సకల సదుపాయాలతో జీవితాంతం వుండేందుకు కావలసిన ఏర్పాట్లన్నీ చేసుకున్నాను. ఇబ్బంది ఏమీ లేదు.

మీరందరూ మీకు వీలున్నప్పుడు వచ్చి చూసి వెళ్తుండండి.

నాకు తృప్తిగా వుంటుంది. మీరంతా సుఖసంతోషాలతో వుండాలని కోరుకునే-

మీ వదిన

సుభద్ర"

✪